క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి పోటీలకు న్యామద్దల విద్యార్థుల ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

చెన్నేకొత్తపల్లి: రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు న్యామద్దల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ కుమారరాజ తెలిపారు. ఈ నెల 10న అనంతపురంలో జరిగిన అండర్–14 త్రోబాల్ విభాగంలో పాఠశాల విద్యార్థులు వర్ష, జయశ్రీ, నాగేంద్ర, లక్ష్మణ్, అండర్–17 త్రోబాల్ విభాగంలో దివ్య, వైష్ణవి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ విద్యార్థులు డిసెంబరులో నంద్యాల, అనంతపురం పట్టణాల్లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం. ఆనంద్‌నాయక్ ఉపాధ్యాయులు అభినందించారు.

ట్రైనీ డీఎస్పీ బాధ్యతల స్వీకరణ



పృథ్వీతేజ

బత్తలపల్లి: అనంతపురం పీటీసీలో డీఎస్పీగా శిక్షణ పొందిన ఏబీ పృథ్వీతేజ మంగళవారం ట్రైనీ డీఎస్పీగా బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈయన మూడు వారాల పాటు ఇక్కడే ఉండి పోలీసు విధులపై అవగాహన పెంచుకుంటారు. అనంతరం ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి, స్టేషన్ సిబ్బంది ట్రైనీ డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.

బాబా జయంతి వేడుకలు విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న చైర్మన్ ఓబుళపతి

పుట్టపర్తిరూరల్: సత్యసాయి బాబా జయంతి వేడుకలు విజయవంతం చేద్దామని మున్సిపల్ కౌన్సిలు సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం పుట్టపర్తి పురపాలక సంఘం అత్యవసర సమావేశం చైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, కౌన్సిల్ విప్ సాయిగీత మాట్లాడారు. ఈనెల 23న సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. నిధుల మంజూరుకు కౌన్సిల్ సమావేశంలో ఆమోదించడం జరిగిందన్నారు. మరిన్ని నిధుల కోసం ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. కౌన్సిలర్ రత్నప్ప మాట్లాడుతూ.. కౌన్సిపల్ సభ్యులు కమిటీని ఏర్పాటు చేసి బాబా జయంతి వేడుకలు విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.

అనారోగ్యంతో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడి మృతి



పెద్దన్న మృతదేహానికి పూలమాల వేస్తున్న కోటి బాబు

బత్తలపల్లి: మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు తప్పెట పెద్దన్న (86) అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. గతంలో ధర్మవరం మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా పని చేశారు. ఈయనకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి తదితరులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దన్న మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచు అక్కిం దామోదర్, ఎంపీటీసీ సభ్యుడు తప్పెట ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ కాశప్ప, నాయకులు గుర్రం నరసింహారెడ్డి, నరసింహారెడ్డి, హనుమంత రెడ్డి, నాగభూషణ, సాంబ పాల్గొన్నారు.

యువకుడి దారుణహత్య



శ్రీకాంత్ (ఫైల్)

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని నిజాంవలీ కాలనీ పుట్లగడ్డ వీధిలో ఉన్న శ్రీకాంత్ మూడు రోజుల క్రితం దారుణ హత్యకు గురైనట్లు పట్టణ ఇన్‌చార్జ్ సీఐ సూర్యనారాయణ మంగళవారం తెలిపారు. మృతుడి స్నేహితుడు రామాంజనేయులు ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. శ్రీకాంత్‌ను బంధువులు హత్య చేసి, రామాంజనేయులు ఇంట్లో పడేసినట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

జగనన్నకే మళ్లీ పట్టం కడదాం

- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పిలుపు



కదిరి మండలం కాళసముద్రం సచివాలయంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి అర్బన్: సీఎం జగన్ సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాళసముద్రం సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సచివాలయ వ్యవస్థతో పేదలకు ప్రభుత్వ సేవలు మరింత సులువుగా అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ నాలుగేళ్లలో ముఖ్యమంత్రి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ముఖ్యమంత్రి లక్ష్యం నెరవేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, మండల కన్వీనర్ ప్రకాష్, నాయకులు ఇంద్రప్రసాద్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మణికంఠ నాయక్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: గతంలో ఎన్నడూ లేని విధంగా సచివాలయాల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని సైదాపురం వార్డు సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో 33కు పైగా సంక్షేమ పథకాల ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందారన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంటికి అందజేస్తున్న సంక్షేమ లబ్ధిని వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బండారు శివమ్మ, మురళి, వైఎస్సార్‌సీపీ నాయకులు, వెంకటనారాయణరెడ్డి, సాధిక్ బాషా, శంకర్, ఓం ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు జిలాన్ పాల్గొన్నారు.

గాండ్లపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక గ్రామ సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. పార్టీ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, సర్పంచ్ రహంతుల్లాతో కలిసి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో 1,165 మంది లబ్ధిదారులకు 33 సంక్షేమ పథకాల ద్వారా రూ.26,57,28,897 లబ్ధి చేకూరిందన్నారు. రోడ్లు, నాడు–నేడులో పాఠశాలలు, ఆసుపత్రులు, గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా సచివాలయానికి రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు, సచివాలయ, రైతు భరోసా, వైఎస్సార్ క్లినిక్‌లకు రూ.148.89 లక్షలు వెచ్చించడం జరిగిందన్నారు. అనంతరం వైఎస్సార్ కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హమీద్‌బాషా, ఈఓఆర్డీ సునీత, కార్యదర్శి మహమ్మద్‌రఫీ, ఎంపీపీ తాతం జగన్మోహన్, జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, సర్పంచులు సుధాకర్, నాగభూషణం రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, బీసీ కన్వీనర్ జక్కల నరసింహా గౌడ్, సొసైటీ అధ్యక్షుడు ఎస్పీ హైదర్‌వలీ, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వివిధ సంక్షేమ పథకాల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మేజర్ పంచాయతీ పరిధిలోని సచివాలయం–1 పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగన్ ప్రజలను కలిసేందుకు ఈ కార్యక్రమం ద్వారా అవకాశాన్ని కల్పించారన్నారు. వలంటీర్లు, గృహసారథులు గ్రామాల్లోని ప్రతి ఇంటినీ సందర్శించి రాష్ట్రంలో జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎంపీపీ రమణారెడ్డి, మండల కన్వీనర్ హైదర్‌వలి, సర్పంచ్ పంచ రత్నమ్మ, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, సుమియా, భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, టెంపుల్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎన్పీకుంట: ప్రభుత్వ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే జగనన్నకు మళ్లీ పట్టం కట్టి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్.పీ.కుంట–1 సచివాలయంలో మంగళవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సచివాలయం పరిధిలోని ప్రజలు పొందిన పథకాల లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ ఈటె రాము, మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు తిమ్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్‌లు బయారెడ్డి, ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం పెడపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఏవి రమణారెడ్డి మాట్లాడుతూ.. గత నాలుగున్నర ఏళ్లలో పెడపల్లి–1 సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు రూ.37.30 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు ఉషారాణి, మండల కన్వీనర్ నరసారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మల్లికార్జున, పాల్గొన్నారు.

అమడగూరు: చీకిరేవులపల్లి గ్రామ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, సర్పంచ్ సురేంద్రరెడ్డి, కార్యదర్శి చంద్ర, పాల్గొన్నారు.

తలుపుల: మండల కేంద్రంలోని సచివాలయం–2లో పథకాల డిస్‌ప్లే బోర్డును ఎంపీపీ రఫినాయక్, మాజీ సర్పంచ్ పురుషోత్తంరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకే బాబు ఎగురవేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శకుంతల, కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ పీర్, వార్డు మెంబర్లు మౌలా, శ్రీనాథ్, ఆంజి, గౌస్‌పీర్, లాజమ్ పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంపై కార్యకర్తలు నాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ రమాదేవి, ఏపీ స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ ఓబిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామయ్య, సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, సర్పంచులు బాబయ్య, నాగానంద రెడ్డి, వైస్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: బత్తలపల్లి–2 సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఉప సర్పంచ్ కోటి గోపీనాథ్ కార్యదర్శి నారాయణ స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ కాశప్ప, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్, కసిరెడ్డి కృష్ణారెడ్డి, చంద్రాయుడు, సేవేనాయక్, రామకృష్ణ పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని సచివాలయం–1లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, సర్పంచ్ ధనశ్రీ, సింగిల్ విండో అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీలు జ్యోతి, రాములమ్మ, నాయకులు పాల్గొన్నారు.

కనగానపల్లి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, ఎంపీడీఓ అలివేలమ్మ, ఈఓఆర్డీ అనిల్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, సర్పంచ్ దాసిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి పాల్గొన్నారు.



పుట్టపర్తి పట్టణం 1వ వార్డులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



ధర్మవరంలో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి



బత్తలపల్లి–2 సచివాలయం వద్ద..



ధర్మవరం మండలం చిగిచెర్లలో..



చెన్నేకొత్తపల్లిలో..



రామగిరిలో..

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

తాడిమర్రి: పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి కొనియాడారు. తాడిమర్రిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి పథకాలను వివరించారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీపీ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లింగమ్మ, మాజీ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థ, సచివాలయాల మండల కన్వీనర్ సాయినాథ్‌రెడ్డి, కన్వీనర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

పుట్టపర్తిరూరల్: పట్టణంలోని 1వ వార్డులో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పార్టీ జెండాను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ సూర్యగౌడ్, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, అర్బన్ కన్వీనర్ రంగారెడ్డి, కన్వీనర్ సాయిలీల పాల్గొన్నారు.

తనకల్లు: స్థానిక గ్రామ సచివాలయం–2 పరిధిలో గత నాలుగున్నరేళ్లలో రూ.9.40 కోట్లు ఖర్చు చేసినట్లు తనకల్లు సర్పంచ్ డీ.సరస్వతీ తెలిపారు. గుంజువారిపల్లి సచివాలయంలో పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణంలోని 2వ వార్డు చంద్రబాబునగర్ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి తదితరులు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో చాంద్‌బాషా, పట్టణ సచివాలయాల కన్వీనర్ సాయికుమార్, కౌన్సిలర్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

రామగిరి: మండల కేంద్రంలోని సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ క్రరా హనుమంతరెడ్డి, సర్పంచ్ మీనుగ నాగరాజు, ఎంపీపీ కర్రెన్న, ఎంపీడీఓ ఫజిల్‌బాషా, ఈఓఆర్డీ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తనకల్లు మండలం గుంజువారిపల్లిలో..



తలుపులలో..



పుట్టపర్తి మండలం పెడపల్లిలో..



తాడిమర్రిలో ఇంటింటా ప్రచారం



ముదిగుబ్బలో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

సంక్షిప్త సమాచారం

వైఎస్సార్‌సీపీలోనే ఉంటాను

అమడగూరు: మండలంలోని రెడ్డివారిపల్లి ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి విరాళం ఇస్తామని పిలుచుకెళ్లి టీడీపీ కండువా కప్పారని కొమ్ము రెడ్డెప్ప పేర్కొన్నారు. మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి మంగళవారం రెడ్డెప్ప విలేకరులతో మాట్లాడారు. చౌడేశ్వరీ కల్యాణ మండపంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో గుడికి విరాళం ఇస్తామని నన్ను పిలుచుకెళ్లి టీడీపీ కండువా కప్పారన్నారు. నా ప్రాణం ఉన్నంత వరకూ వైఎస్సార్‌సీపీలోనే ఉంటానని చెప్పారు.

తక్షణసాయం అందజేత

గాండ్లపెంట: మండల పరిధిలోని తుమ్మలబైలు పెద్దతండాకు చెందిన భాస్కర్‌నాయక్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం వైఎస్సార్ బీమా తక్షణసాయం కింద రూ.10 వేలను మృతుడి భార్య లక్ష్మీదేవికి సర్పంచ్ రవీంద్రానాయక్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతం జగన్మోహన్, గొడ్డువెలగల సర్పంచ్ ఆంజనేయులు, కార్యదర్శి బాషా పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని యాస్మిన్ శారీ సెంటర్ నిర్వాహకురాలు యాస్మిన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. పట్టణంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఈమెను ధర్మవరం పట్టణ టెక్స్‌టైల్స్ గార్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50,800 ఆర్థికసాయం అందజేశారు.

చెడ్డీగ్యాంగ్‌తో తస్మాత్ జాగ్రత్త

గాండ్లపెంట: జిల్లా అధికారుల సమాచారం ప్రకారం చెడ్డీగ్యాంగ్ అన్నమయ్య జిల్లాలో ప్రవేశించింది. ప్రజలు జాగ్రత్త ఉండాలని ఎస్ఐ వెంకటనారాయణ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని రెక్కమాను గ్రామంలో ప్రజలతో సమావేశమయ్యారు. రాత్రివేళల్లో మహిళలు ఒంటరిగా ఎక్కడికి వెళ్లవద్దని తెలిపారు. రాత్రి పగటి వేళల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే 9346010583 లేదా 9440796853కి లేదా 100 డయల్ చేసి పోలీసులకు తెలపాలన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

ధర్మవరం రూరల్: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న పట్టణంలోని 25వ వార్డుకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త రఘునాథరెడ్డి (42) మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య మంజుల, కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు.

పరీక్ష ఫీజు అధికంగా వసూలు చేస్తే చర్యలు

బత్తలపల్లి: పదో తరగతి విద్యార్థులతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు అధికంగా ఫీజు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని బత్తలపల్లి ఎంఈఓ సుధాకర్ నాయక్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను సందర్శించారు. రెండు రోజుల క్రితం పత్రికల్లో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు కథనాలు వచ్చినట్లు తెలిపారు. పాఠశాలల మేనేజ్‌మెంట్, విద్యార్థులతో పరీక్షల ఫీజు విషయంపై ఆరా తీశారు. నిబంధనల మేరకు పదో తరగతి పరీక్ష ఫీజు రూ.125 వసూలు చేయాలని ఆదేశించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నల్లచెరువు: మండల పరిధిలోని కె.పూలకుంట గ్రామానికి చెందిన నాగరాజు (28) గత నెల 20వ తేదీన విద్యుదాఘాతంతో గాయపడిన విషయం తెలిసిందే. అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ లింగన్న తెలిపారు.

గుడికట్ల సంబరాలు జయప్రదం చేద్దాం

కనగానపల్లి: జిల్లా కురుబ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19న నిర్వహించనున్న గుడికట్ల సంబరాలను జయప్రదం చేద్దామని కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి అంజనేయులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం పోస్టర్లు విడుదల చేశారు. రాష్ట్ర కురుబ సంఘం అసోసియేట్ అధ్యక్షులు కృష్ణమూర్తి, నియోజకవర్గ కురుబ సంఘం యూత్ కార్యదర్శి బిల్లే ముత్యాలు, మండలాధ్యక్షుడు మహదేవ్, నాయకులు పరమేశప్ప, వీరనారప్ప, ఆదినారాయణ, నాగేష్‌గౌడ్, జయప్ప, రమేష్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యమే లక్ష్యం

పుట్టపర్తిరూరల్: అందరికీ ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని పుట్టపర్తిమున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి అన్నారు. మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు కర్ణాటక నాగేపల్లి ఎంపీపీ స్కూల్‌లో వైద్య శిబిరం జరిగింది. వైస్ చైర్మన్ తిప్పన్న, సచివాలయ కన్వీనర్ సూర్యగౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాల దర్శనానికి ప్రత్యేక బస్సులు

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపో నుంచి ప్రతి సోమవారం త్రిలింగ దర్శనానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీఎం మైనుద్దీన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒకే రోజులో త్రిలింగ దర్శనానికి (యాగంటి, మహానంది, బుగ్గ రామలింగేశ్వర స్వామి) రూ.700 చార్జీ ఉంటుందన్నారు. అలాగే ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు అరుణాచలం, స్వర్ణదేవాలయం, కాణిపాకానికి సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. ఇందుకు రానుపోను చార్జీ రూ.920 ఉంటుందన్నారు. సోమవారం కోటిలింగాల, బంగారు తిరుపతి, కైవారం, వైకుంఠం, కైలాసగిరికి కూడా ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. రానుపోను చార్జీ రూ.520 ఉంటుందని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం కర్ణాటకలో ఈషా ఫౌండేషన్ నందిహిల్స్, లేపాక్షి దర్శనానికి ప్యాకేజీ టూర్‌గా రానుపోను చార్జీ రూ.500 ఉంటుందన్నారు. ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు శ్రీశైలానికి రానుపోను చార్జీ రూ.1,200 ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు మార్కెటింగ్ సూపర్‌వైజర్ 9440974857 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

ధర్మవరం రూరల్: సహకార సంఘాల్లో పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి పాటుపడాలని ఆ శాఖ డీఆర్ ఫణిరాజ్, ఎస్‌డీఎల్‌సీఓ వెంకట్రామిరెడ్డి తెలిపారు. వారోత్సవాల్లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.వెంకటేషు, ఎస్‌డీఎల్‌సీఓలు మరియదాస్, లీలావతి, ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: స్థానిక సహకార సంఘంలో మంగళవారం సొసైటీ అధ్యక్షుడు ఎస్పీ హైదర్‌వలీ ఆధ్వర్యంలో వారోత్సవాలను ప్రారంభించారు. డివిజన్ కో–ఆపరేటివ్ అధికారి ప్రభాకర్‌నాయక్ సహకార జెండాను ఆవిష్కరించారు సినియర్ ఇన్‌స్పెక్టర్ షాహిద్, కదిరి ఏడీసీసీ సహాయ మేనేజర్ వీరేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, బీసీ కన్వీనర్ నరసింహాగౌడ్, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పుల్లారెడ్డి పాల్గొన్నారు.

కొత్తచెరువు: మండల పరిధిలోని తలమర్ల సహకార సంఘంలో సహకార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. సహకార సంఘం అధ్యక్షుడు పోతిరెడ్డి, ఎంపీపీ గాయత్రి, డివిజనల్ సహకార అధికారి రామచంద్రయ్య సర్పంచ్ నాగరత్నమ్మ, మాజీ సర్పంచ్ శ్యాం సుందర్ రెడ్డి, సబ్‌డివిజన్ ఆడిటర్ రవి పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: రైతుల సంక్షేమమే సొసైటీ ధ్యేయమని పుట్టపర్తి సహకార సంఘం అధ్యక్షుడు రుషీకేశవరెడ్డి, డీసీఓ కృష్ణానాయక్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సహకార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.



ఎన్పీకుంటలో విద్యార్థుల ర్యాలీ ..



గాండ్లపెంట శాఖ గ్రంథాలయంలో..



ధర్మవరంలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు



పుట్టపర్తి పట్టణంలో..



నల్లమాడ మండలం రెడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో బహుమతుల పంపిణీ

ఆదర్శప్రాయుడు జవహర్‌లాల్ నెహ్రూ

ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో మంగళవారం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలు, గ్రంథాలయాల్లో నెహ్రూకు చిత్రపటాలకు విద్యార్థులు, గ్రంథాలయ అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. పలుచోట్ల విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయన్నారు. నెహ్రూను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

– సాక్షినెట్‌వర్క్